## 23న వాహనాల వేలం

అంబర్‌పేట, మే 20 : ఎక్సైజ్ పోలీసులకు చిక్కిన వాహనాల వేలాన్ని ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు కాచిగూడ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు ఆటోలు, ఓ కారును శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ అధికారి సమక్షంలో కాచిగూడ ఎక్సైజ్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం వేస్తామన్నారు. వివరాలకు కాచిగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## డాక్టర్లు ఆధునిక వైద్యం అందించాలి



వార్షికోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ జేఎం రెడ్డి,న్యూరో డాక్టర్లు

కాచిగూడ, మే 20: ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా న్యూరో వ్యాధులపై విస్తృతంగా చర్చించి, ఆధునిక వైద్యాన్ని పేద ప్రజలకు అందించే విధంగా డాక్టర్లు కృషి చేయాలని అపోలో ఆసుపత్రి అనస్థీషియాలాజి అధిపతి డాక్టర్ జేఎం.రెడ్డి పిలుపునిచ్చారు. కాచిగూడలోని సాయి కృష్ణ న్యూరో ఆసుపత్రి 25వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జేఎం రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ న్యూరో ఆసుపత్రి ఎండీ డాక్టర్ రాంరెడ్డి, డాక్టర్లు కాంతారెడ్డి, పీజీ రెడ్డి, టీవీ శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, ఏఆర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చలపతిరావు, జి.శ్రీధర్, చంద్రకాంత్, జోగేందర్ కుమార్, ప్రణయ్ కుమార్‌రెడ్డి, అనిల్ కుమార్, శరత్ చంద్ర, టీవీ సిద్ధార్థ్, శ్రేయ మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి


నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే టి. రాజాసింగ్

అబిడ్స్, మే 20: ప్రజా సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ గంజ్ నాలా పనులను కార్పొరేటర్‌లు శంకర్ యాదవ్, రాకేష్ జైస్వాల్, ఇతర అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఉస్మాన్ గంజ్ నాలా పనులను త్వరగాపూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, మే 20: దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి సీఎం కేసీఆర్ అమలు చేశారని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో కాచిగూడ కార్పొరేటర్, ఎమ్మార్వో సంధ్యారాణితో కలిసి ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.8,00,128 విలువగల షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపయాని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందకపోతే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో విష్ణు, ఆర్ఐ మధు,కన్నె రమేష్ యాదవ్, భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తిరంగా ర్యాలీ

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 20 : పహల్గామ్ దాడులకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిం దూర్‌లో ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన తర్వాత పాక్ దాడులను తిప్పికొట్టిన భారత్‌సేనకు మద్దతుగా మంగళవారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీ లో భారీ సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికిశోర్ మాట్లాడుతూ పాక్ దాడులను ఎదుర్కొని పాక్‌కు చెందిన ఏర్‌బెస్‌లను ధ్వంసం చేయడం హర్షనీయమన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు భారత సైన్యానికి చెందిన మహిళా అధికారులు నాయకత్వం వహించి విజయాన్ని అందించారని మాజీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ పెంచి పోషించిన ఉగ్రవాదుల స్థావరాలతో పాటు పాక్‌కు చెందిన సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించిన భారత్ ఆర్మీ పాక్‌కు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ భారత సైన్యం తన శక్తిని ప్రపంచానికి చాటిందని కొనియాడారు. డిఫెన్స్ కౌన్సిల్ డి.అనంతరఘు, ఉపాధ్యక్షులు రవీందర్, మహిళా ప్రతినిధి పద్మావతి, గ్రంథాలయ కార్యదర్శి స్రవంతి, కోశాధికారి ఆవీందర్‌నాయక్, మాజీ డైరెక్టర్ చింతల క్రిష్ణ, నర్సిస్వామి కురుమ పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత్‌సేనకు మద్దతుగా నాంపల్లి క్రిమినల్ కోర్టులో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

**అబిడ్స్** : ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తిరంగ ర్యాలీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉమా మహేందర్ ఆధ్వర్యంలో బేగంబజార్‌లోని పలు ప్రాంతాలలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిదూర్ విజయవంతం చేసినందుకుగాను సైనికులకు సెల్యూట్ చేస్తూ ఈ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, కార్పొరేటర్లు రాకేష్వాల్ నటరాజ్ నాందారి బీజేపీ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


అబిడ్స్ : తిరంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు


మెహిదీపట్నం : గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి అమర్ సింగ్, శ్రీకాంత్ చారి తదితరులు

## విరిగిపడ్డ చెట్ల కొమ్మల తొలగింపు


చెట్ల కొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మే 20 : అంబర్ పేట డివిజన్ న్యూపటేల్ నగర్‌లో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మలు విరిగి పడి అవి విద్యుత్ వైర్లపై పడ్డాయి. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌కు తెలుపడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి హార్టికల్చర్ సిబ్బంది విరిగి పడ్డ చెట్ల కొమ్మలను తొలగించారు. చెట్ల కొమ్మల తొలగింపును కార్పొరేటర్ దగ్గరుండి పరిశీలించారు. కార్పొరేటర్ వెంట బీఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, సద్దాం, సంతోష్ చారి , బస్తీ నాయకులు గట్టయ్య, నరసింహ, ఉపేంద్ర చారి, రాజేందర్ తదితరులున్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మెహిదీపట్నం, మే 19 : నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు విటల్, మల్లేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కార్వాన్ జోన్ టోలిచౌకి చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.26,000గా నిర్ణయించాలని, ఔట్సోర్సు ఫిక్స్‌టర్మ్ ఎంప్లాయిమెంట్ అప్రెంటిస్లు ట్రైన్ విధానాలు రద్దు చేయాలని, సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. నెలకు కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని, అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, పెన్షన్తో సహా సమగ్ర సామాజిక భద్రత లో భాగస్వాములు చేయాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఎన్పీఎస్, యూపీఎస్‌ను రద్దు చేసి బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అర్హతపై ఉన్న సీలింగ్లను తొలగించాలన్నారు. గ్రాజువిటీ మొత్తాన్ని పెంచాలని ,45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, పెట్రోలియం ఉత్పత్తులు, వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, పద్మ, సంగీత, మాధవి అనసూయ, లక్ష్మణ్, నవాజ్, గౌస్, ఇస్మాయిల్, హైమద్, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్‌కు సన్మానం



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ బాల భాస్కర్‌ను మంగళవారం తెలంగాణ జూనియర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మయ్య గంగపుత్ర ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.పర్వతాలుగౌడ్, డాక్టర్ జగ్గయ్య, డాక్టర్ ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు.

– కాచిగూడ, మే 20

# ముగ్గురు సెల్ ఫోన్ దొంగల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఓయూ ఏసీపీ జగన్, డీఐ రాములు, ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు

అంబర్‌పేట, మే 20 : సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను నల్లకుంట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి ఒక హీరో ప్యాషన్ ప్రొ మోటార్‌సైకిల్ తోపాటు వీవో వై22 మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నల్లకుంట డీఐ ఎ.రాములు, ఇన్‌స్పెక్టర్ బి.జగదీశ్వర్‌రావులతో కలిసి ఓయూ ఏసీపీ జగన్ మంగళవారం వివరాలు వెల్లడించారు. నల్లకుంటకు చెందిన ఓ వ్యక్తి ఈ నెల 19వ తేదీన శివం రోడ్డు యాక్సెస్ బ్యాంకు వద్ద ఉన్న పాన్‌షాపుకు వచ్చి పాన్ తీసుకొని ఇంటికి వెళ్తుండగా ఇది గమనించిన ముగ్గురు యువకులు అతని చేతిలో ఉన్న మొబైల్‌ను దొంగిలించి బైక్‌పై పరారయ్యారు. వెంటనే అతడు నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు పరిశీలించి మంగళవారం ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు అంబర్‌పేట పోచమ్మబస్తీలో నివాసముంటున్న కర్ణాటక, రాయిచూర్ జిల్లా జుకూర్‌కు చెందిన ప్రనేష్(22)గా గుర్తించారు. ఇతను గార్బేజీ వెహికిల్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రెండో వ్యక్తి బతుకమ్మకుంట, రామకృష్ణహట్స్‌లో నివాసముండే చిగుర్ల యాదగిరి కుమారుడు సురేష్(20), ఇతను కూడా జీహెచ్ఎంసీ చెత్తను సేకరించే ఆటో డ్రైవర్. మూడో వ్యక్తి అరుణ్ కుమార్(20). ఇతను లేబర్. బాగ్‌అంబర్‌పేట బుర్జుగల్లీలో నివాసముంటున్నాడు. అనంతరం ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

## 29న సురవరం ప్రతాపరెడ్డి జయంతి


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న గుత్త సుఖేందర్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌రెడ్డి, పి.బడేసాబ్

రవీంద్రభారతి, మే 20 : తెలంగాణ వైతాళికుడు గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరంప్రతాపరెడ్డి 129వ జయంతి మహా సభను ఈ నెల 29న రవీంద్రభారతిలోని నిర్వహిస్తున్నామని గోల్కొండ సాహితీ సమితి ప్రతినిధులు డాక్టర్ అర్ధచంద్ర ప్రకాశ్‌రెడ్డి తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ నక్కశ్రీనివాస్ యాదవ్ ప్రజ్ఞా రాజులు తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన గోడ పత్రికను శాసనమండలిలో శాసనమండలి ఛైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్‌తో పాటు కమ్యూనిస్టు నాయకుడు చెరుకుపల్లి సీతారాం ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు

మెహిదీపట్నం, మే 20 : ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లి తనకు చికిత్స చేస్తున్న డాక్టర్, కంపౌండర్‌పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ నాంపల్లి 16వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మంగళవారం తీర్పు ఇచ్చిందని హబీబ్ నగర్ సీఐ టి పురుషోత్తం తెలిపారు. హబీబ్ నగర్ క్రాస్ రోడ్‌లో మాజీద్ 2019లో నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లాడు. అక్కడ తనకు చికిత్స చేస్తున్న డాక్టరును, కంపౌండర్‌పై దాడి చేసి గాయపరిచాడు. దీనిపై హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో వారు మాజీద్ పై కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ మంగళవారం రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది.

## టోలిచౌకిలో జలమండలి ఎండీ పర్యటన

మెహిదీపట్నం, మే 19 : ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా జలమండలి అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డితోపాటు స్థానిక అధికారులతో కలిసి ఎమ్మెల్యే టోలిచౌకి, నానల్ నగర్ డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన పైప్లైన నిర్వహణ విషయంలో సూచనలను అధికారులకు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.


జలమండలి అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

## డీఎన్ఏఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బత్తుల రవి


నియామక పత్రం అందుకుంటున్న బత్తుల రవి

అంబర్‌పేట, మే 20 : ద నేషనల్ అంబేద్కర్ సేన(డీఎన్ఏఎస్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లకుంట తిలక్‌నగర్‌కు చెందిన బత్తుల రవి నియమితులయ్యారు. టీఎన్ఏఎస్ జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు ఆయనకు నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు సేన జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు తాలూక రాజేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తల్లి మందలించిందని కూతురు అదృశ్యం


తనుషా

కాచిగూడ, మే 20 : తల్లి మందలించినందుకు కూతురు అదృశ్యమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఎస్ఐ హెచ్. నరేష్ వివరాల ప్రకారం గోల్నాక వెంకటేశ్వరనగర్ ప్రాంతానికి చెందిన ధరమ్ పాల్ కూతురు ఆగ తనుషా(16)పదవ తరగతి చదివింది. మంగళవారం తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన తనుషా ఉదయం ఇంట్లోంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు కలత చెంది స్నేహితుల, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో తల్లి వరలక్ష్మి మంగళవారం కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## సైదారెడ్డికే రికార్డులు సొంతం


సైదారెడ్డికి గుర్తింపు పత్రాలను అందజేస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మే 20 : నిరవధికంగా పన్నెండు గంటలపాటు సాగిన సంగీత విభావరి సంగీత ప్రియులను విశేషంగా అలరించింది. ఎస్ఆర్ మ్యూజికల్స్ నిర్వహణలో ఎలివేట్స్ ఎలైట్ స్టూడియోలో ప్రముఖ గాయకులు డి.సైదారెడ్డి పన్నెడు గంటలపాటు సంగీత దర్శకులు ఏఆర్ రెహ్మాన్, ఇళయరాజా, దేవీశ్రీ ప్రసాద్ లు సంగీతం సమకూర్చిన 120 పాటలను శ్రావణానందకరంగా ఆలపించి పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు వంటి ప్రతిష్ఠాత్మక 6గుర్తింపు పత్రాలను సైదారెడ్డి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి.మధుకర్ స్వామి తదితరులు పాల్గొని అందజేసి అభినందించారు. ఈ సంగీత సమారోహణంలో గాయనీ గాయకులు రుద్రరెడ్డి, ఆనంద్, విజయేందర్ రెడ్డి, మహేంద్ర, అర్జున్ కర్నాటి, దేవేందర్ గౌడ్, గిరిధర్, కావ్య రెడ్డి, మధురవాణి, ప్రశాంతి, రాగ రేఖ, రజని, ప్రియ, రమ్యరెడ్డి, ఆనంది, రాధ రెడ్డి, నిర్మల, మీనాక్షి తదితరులు సైదారెడ్డికి సహకారం అందించారు.

## 22న స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్ మేళా


ప్లేస్మెంట్ డ్రైవ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కంపెనీ ప్రతినిధులు

అబిడ్స్, మే 20: ఐటీ దిగ్గజం టెక్ మహీంద్రా ఈ నెల 22వ తేదీన స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారు. స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ చలమారెడ్డి, సెక్రెటరీ ఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్లేస్మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులు ఉద్యోగాలను సాధిస్తారన్నారు. 2023, 2024, 2025 సంవత్సరాలలో వివిధ గ్రూపుల నుంచి పాసైన బీటెక్ విద్యార్థులు ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో పాల్గొనవచ్చు అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గిరిధర్ ఆకుల, ప్లేస్మెంట్ విభాగం అధిపతులు డాక్టర్ చదలవాడ లక్ష్మీ నాథ్, డాక్టర్ హేమనాథ్ మాట్లాడుతూ ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో ఏ విభాగం నుంచి అయినా డిగ్రీ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థి తమ బయోడేటా పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ సర్టిఫికెట్లతోపాటు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని కోరారు. ప్లేస్మెంట్ డ్రైవ్ లో భాగంగా ప్రీమియర్ రౌండ్ తర్వాత ఇంటర్వ్యూకి ఎంపిక అవుతారని ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తే వారు వెంటనే టెక్ మహీంద్రా కంపెనీలో చేరేందుకు సుముఖంగా ఉండాలని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇతర వివరాల కోసం 9866333954, 9121001921 లను సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆకట్టుకున్న కూచిపూడి


ఏశేశ్వరపు చలపతి శాస్త్రిని సత్కరిస్తున్న ఏకవీర, వీరేశ్‌యాదవ్

రవీంద్రభారతి, మే 20 : నృత్యమాల నృత్య కళా వెల్ఫేర్ సొసైటీ సిరీ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం మదర్స్‌డే సందర్భంగా ఆల్ ఇండియా మ్యూజిక్, డాన్స్ ఫెస్ట్ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా నాట్య కళా శిఖర కళారత్న డాక్టర్ ఏశేశ్వరపు చలపతి శాస్త్రి, నాట్య గురువు ఘంటసాల పవన్‌కుమార్, నాట్యగురువు ఫౌండర్ డాక్టర్ ఎం. ఏకవీర, డైరెక్టర్ ఎం.వీరేశ్‌యాదవ్ విచ్చేసి చిన్నారుల చేత ఆల్ ఇండియా మ్యూజిక్, డాన్స్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురి నాట్యకారిణులకు, నాట్యగురువులకు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ లలిత కళల వల్ల చిన్నారులకు మానసిక వికాసంతో పాటు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందన్నారు. చిన్నారులకు నృత్యమాల నృత్యకళా వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ ఎం.ఏకవీరా, ఎం. వీరేశ్‌యాదవ్‌లు చక్కటి శాస్త్రీయ నృత్యాలను నేర్పించి అద్భుతమైన ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE : AT :: VIKARABAD**
**O.S.NO. 237 OF 2021**
**BETWEEN:**
Smt. B.Amrutha & another ...Plaintiffs
**AND**
K.Prabhu (Died per LR"s) & others ...Defendants
To
**D2.** N.Ravinder Reddy, S/o. Hanmanth Reddy, Aged about 50 Years, Occ: Business, R/o. H.No. 4-1-2/4, Ramkoti, Hyderabad.
**D3.** Pomelo Infra Projects (Hyderabad) Private Ltd., Rep. by its Director Mr. Devapatla Venkata Nagesh, S/o. Raghava Reddy, Aged about 58 Years, Occ: Business, R/o. H.No. 1/60/8/C2, Rolling Hills Gated Community, Gachibowli, Hyderabad.
**NOTICE**
Take Notice that the Plaintiffs filed a Suit Partition and Separate Possession against the Defendants and same is coming for yours i.e., Defendant No. 2 & 3 Appearance and same are posted on 09-06-2025 for yours Appearance, as such you are may Appear either in person or through your Advocate on 09-06-2025 at 10.30 A.M. at the above mention Court, failing which the matter will decided on merits.
"BY ORDER"
**D.ANANDAM, P.MALLAIAH, Advocates**
Office: Opp: RDO Vikarabad, Vikarabad Muncipality & District, **Ph: 9440341173, 9440745517.**

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE : AT :: VIKARABAD**
**IA NO. 282 OF 2021**
**IN**
**O.S.NO. 237 OF 2021**
**BETWEEN:**
Smt. B.Amrutha & another ...Plaintiffs
**AND**
K.Prabhu (Died per LR"s) & others ...Defendants
To
**D2.** N.Ravinder Reddy, S/o. Hanmanth Reddy, Aged about 50 Years, Occ: Business, R/o. H.No. 4-1-2/4, Ramkoti, Hyderabad.
**D3.** Pomelo Infra Projects (Hyderabad) Private Ltd., Rep. by its Director Mr. Devapatla Venkata Nagesh, S/o. Raghava Reddy, Aged about 58 Years, Occ: Business, R/o. H.No. 1/60/8/C2, Rolling Hills Gated Community, Gachibowli, Hyderabad.
**NOTICE**
Take Notice that the Plaintiffs filed a Suit Partition and Separate Possession against the Defendants and same is coming for yours i.e., Defendant No. 2 & 3 Appearance and same are posted on 09-06-2025 for yours Appearance, as such you are may Appear either in person or through your Advocate on 09-06-2025 at 10.30 A.M. at the above mention Court, failing which the matter will decided on merits.
"BY ORDER"
**D.ANANDAM, P.MALLAIAH, Advocates**
Office: Opp: RDO Vikarabad, Vikarabad Muncipality & District, **Ph: 9440341173, 9440745517.**

**IN THE COURT OF THE HONORABLE I ADDL. FAMILY COURT: INTIGRATED FAMILY COURTS COMPLEX: CCC: AT HYDERABAD.**
**Crl. Appeal NO.79 of 2023**
**in**
**DVC NO. 241 OF 2013**
**Between:**
K.Raju ...Appellant/Respondent
AND
G.Savitri ...Respondent/Petitioner
To
**G.Savitri** W/o. Kurva Raju, aged about 36 yrs, Occ: Tailor, R/o. H.No. 11-1-1204/1/170, Afzal Sagar, Habeebnagar Nala, Nampally, Hyderabad- 500001.
Please take notice that the above named APPELLANT, has filed the above Crl. Appeal NO.79 of 2023 against the orders passed in the above DVC NO. 241 of 2013, dt. 17-09-2018, pending on the file of the HONORABLE I ADDL. FAMILY COURT: INTIGRATED FAMILY COURTS COMPLEX: CCC: AT HYDERABAD. The above said case is posted on 10-06-2025 for your appearance. You are hereby required to be appeared before the above said court on 10-06-2025 at 10:30 AM failing which the matter will be heard and decided as per record.
(BY ORDER OF THE COURT)
**Sd/- (G.V.R.V. REDDY)**
B.A., L.LB., Advocate
6-3-609/10, ANAND NAGAR,
Hyderabad-4, **(9849030620).**